క్లుప్తంగా

సీపీని కలిసిన ఇన్‌స్పెక్టర్



వరంగల్ క్రైం : ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కె. శ్రీధర్‌రావు గురువారం వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ప్రజలకు పోలీసుల పట్ల ఉన్న నమ్మకానికి తగ్గట్లుగా పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ సూచించారు

విద్యుత్ లైట్లకు మరమ్మతు

నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని కాల్‌నాయక్‌తండాలోని విద్యుత్ లైట్లకు పంచాయతీ కార్యదర్శి గౌడిశాల వికాస్ గౌడ్ గురువారం మరమ్మతు చేయించారు. కాల్‌నాయక్ తండా, బాల్‌నాయక్‌తండాల్లో 26 చోట్ల వీధి లైట్లు చెడిపోగా వాటి స్థానంలో విద్యుత్ సిబ్బందితో కొత్త వాటిని ఏర్పాటు చేయించారు. నూతన విద్యుత్ లైట్ల ఏర్పాటుతో తండావాసులు హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఎన్నిక

నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట, అమృతండా గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామ కమిటీలను పార్టీ మండల అధ్యక్షుడు సిద్దన రమేశ్ గురువారం ఎన్నుకున్నారు. పాపయ్యపేట కమిటీకి అధ్యక్షుడిగా ఉప్పరి కొమురయ్య, అమృతండా కమిటీకి అధ్యక్షుడిగా బోడ నర్సింహ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండల రవి, ఉపాధ్యక్షులుగా అబ్బదాసి సుధాకర్, బుడిగె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా అన్నబోయిన అనిల్, కోశాధికారిగా మొర్రి వీరస్వామి, సహాయ కార్యదర్శిగా భానోతు సుమన్, యూత్ ప్రెసిడెంట్‌గా మేడి సాయి, అమృతండా కమిటీ ఉపాధ్యక్షుడిగా మంగీలాల్, ప్రధాన కార్యదర్శిగా భూక్య బాలు, సహాయ కార్యదర్శిగా నూనావత్ నర్సు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో పార్టీ జెండా ఎగరేయాలని సూచించారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేశ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీశ్ పాల్గొన్నారు.

లంబాడీ జేఏసీల..

ఖానాపురం : మండలంలోని భద్రుతండాకు, కొడ్తిమాటుతండాకు లంబాడీ జేఏసీలను మండల కమిటీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్, జాటోతు సదర్‌లాల్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. భద్రుతండా అధ్యక్షుడుగా ఆంగోతు రమేశ్, కోకన్వీనర్‌గా వాంకుడోతు కుమార్, కొడ్తిమాటుతండా అధ్యక్షుడుగా ఆంగోతు సందీప్, కోకన్వీనర్‌గా గుగులోతు రాంచందర్ ఎన్నికయ్యారు. సమావేశంలో నాయకులు బాలు, బాలకిషన్, భూక్య వెంకన్న, ప్రవీణ్, సుమన్, వీరన్న పాల్గొన్నారు.

భవిష్యత్ ఫార్మసిస్టులదే



మామునూరు /హన్మకొండ కల్చరల్ : భవిష్యత్ మొత్తం ఫార్మసిస్టుల దేనని, ఫార్మసిస్టులు కేవలం ఔషధ సరఫరా దారులుగానే కాకుండా, రోగుల ఆరోగ్య రక్షణలో కీలక భాగస్వాములుగా మారాలని వాగ్దేవి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్స్ సూచించారు. వరంగల్ బొల్లికుంట వాగ్దేవి కళాశాలలో, హనుమకొండ రాంనగర్‌లోని వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో గురువారం 'వరల్డ్ ఫార్మసిస్ట్ డే' నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కమల్ యాదవ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. వాగ్దేవి కళాశాల ఫార్మాడీ హెచ్‌ఓడీ డాక్టర్ బీఎస్ శరవణభవ, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, హెచ్‌ఓడీలు వెంకటేశ్వర్లు, శ్రవణ్‌కుమార్, కుమారస్వామి, మహేష్, ప్రొఫెసర్ డాక్టర్ జి.కమల్ యాదవ్. డాక్టర్ చంద్రప్రకాశ్, బస్వరాజ్ డాక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్వకల్యాణమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యం

నెక్కొండ : విశ్వ కల్యాణమే లక్ష్యంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) కార్యక్రమాలు నిర్వహిస్తోందని విభాగ్ ప్రచారక్ కడమంచి విఘ్నేశ్వర్ తెలిపారు. మండల కేంద్రంలోని ఓ గార్డెన్ ఆవరణలో గురువారం నిర్వహించిన సంఘ్ శతాబ్ది ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హిందువులందరూ సంఘ్‌లో చేరి స్వయం సేవకుడిగా బాధ్యత తీసుకోవాలని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణ, కుటుంబ విలువల పెంపు, నైతికత అలవర్చుకోవడం, స్వదేశీ విధానాన్ని అనుసరించడం వంటి అంశాలను ఆచరించాలని సూచించారు. తద్వారా మెరుగైన సమాజం నిర్మితమవుతుందని తెలిపారు. దేశంలో శాంతి నెలకొందని చెప్పారు. సమావేశంలో సంఘ్ చాలక్ పరిపాటి ఇంద్రసేనారెడ్డి, గుండుజు ప్రసాద్, చంగల రాజు, బొబ్బాల ప్రతాప్‌రెడ్డి, కొమురవెల్లి సతీశ్, తాళ్లూరు లక్ష్మయ్య, పింగిలి మోహన్‌రెడ్డి, నాయిని అశోక్, శ్రీరంగం సంపత్, దామరచర్ల రామారావు, బోళ్ల రంజిత్, కక్కెర్ల అనిల్, కాసుల రత్నయ్య, తదితరులు పాలొగన్నారు.

రోడ్డుపైనే సంత.. తొలగని చింత

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణం నుంచి పత్తిపాక రోడ్డుకు ఇరువైపులా నిర్వహిస్తున్న సంత

శాయంపేట : మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించే వారాంతపు సంత మెయిన్ రోడ్డుకిరువైపులా నిర్వహిస్తుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణ ప్రాంగణం వెనుక భాగంలోని ఖాళీ స్థలాన్ని వారాంతపు సంతకు పూర్తిగా వినియోగించపోవడం, అధికారులు సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో కూరగాయల విక్రయదారులు రోడ్డుకిరువైపులా కూర్చొని అమ్మకాలు చేపడుతున్నారు. ప్రయాణ ప్రాగణం నుంచి పత్తిపాక వరకు రోడ్డును ఆనుకుని దుకాణాలు ఏర్పాటు చేసుకుని ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు వారాంతపు సంత నిర్వహిస్తుండడంతో శాయంపేట గ్రామ ప్రజలతో పాటు మాందారిపేట, కొత్తగట్టు సింగారం, జోగంపల్లి, గోవిందాపూర్, పత్తిపాక గ్రామ ప్రజలు కూరగాయలు, పండ్లు కొనుగోలు చేస్తుంటారు. అయితే సంత కేవలం నాలుగు గంటలు మాత్రమే కొనసాగుతుండడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తుండడంతో ఆ ప్రాంగణం రద్దీగా మారుతుంది. వాహనాలు వచ్చినప్పుడు మరింత ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సంత నిర్వహించే సమయంలో లారీ కింద పడి ఒక వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటనను ప్రజలు గుర్తుచేసుకుంటూ భయాందోళన చెందుతున్నారు. అయినప్పటికీ గ్రామ పంచాయతీ సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఏడాదికి లక్ష అరవై వేలకు పైగా ఆదాయం కలిగిన ఈ సంతను అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిసారించి వెంటనే ప్రత్యేక స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రత్యేక స్థలం కేటాయించాలి

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం నుంచి పత్తిపాక రోడ్డు వరకు రోడ్డుకిరువైపులా చిరువ్యాపారులు కూర్చొని కూరగాయలు, పండ్లు విక్రయిస్తున్నారు. దీంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

– మొగ్గం సుమన్, బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు

చర్యలు చేపడతాం

ప్రతి శనివారం ప్రయాణ ప్రాగణం నుంచి అంబేడ్కర్ సెంటర్ రోడ్డుకిరువైపులా కూరగాయలు విక్రయించకుండా ప్రయాణ ప్రాగణం వెనుకాల స్థలం ఏర్పాటు చేస్తాం. వాహనదారులు సంయవనం పాటించాలి.

– మడికొండ రత్నాకర్, పంచాయతీ కార్యదర్శి శాయంపేట

రికార్డుల్లో తప్పులు దొర్లకుండా చూడాలి

- డీఆర్డీఓ మేన శ్రీను



మాట్లాడుతున్న డీఆర్డీఓ శ్రీను

ఐనవోలు : ఉపాధి హామీ పనుల రికార్డుల్లో తప్పులు దొర్లకుండా చూసుకోవాలని డీఆర్డీఓ మేన శ్రీను అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 2024–2025 ఆర్థిక సంవత్సరంలో మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిర్వహించిన పనులకు సంబంధించి ఐదో విడుత సామాజిక తనిఖీల్లో భాగంగా ఎంపీడీఓ నర్మద ఆధ్వర్యంలో ప్రజావేదిక జరిగింది. ముఖ్య అతిథిగా ప్రొసీడింగ్ ఆఫీసర్, డీఆర్డీఓ శ్రీను హాజరయ్యారు. 1 ఏప్రిల్ 2024 నుంచి 31 మార్చి 2025 వరకు మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పథకంలో కూలీలకు రూ. 2.55 కోట్లు, పంచాయతీ రాజ్ విభాగంలో రోడ్లు, మన ఊరు మనబడి పనులకు రూ. 3.23 కోట్లు కాగా మొత్తం రూ.5.78 కోట్లు చెల్లించినట్లు అధికారులు తెలిపారు. కాగా మొత్తం పనులను ఆడిట్ నిర్వహించారు. విజిలెన్స్ అధికారి నర్సింహారెడ్డి, అంబుడ్స్‌మెన్ నాగరాజు, క్వాలిటీ కంట్రోల్ అధికారి పుష్పలత, అజయ్‌కుమార్, ఏపీఓ కుమారస్వామి, ఎంపీఓ రఘుపతిరెడ్డి, శ్రీధర్, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్, స్వేచ్ఛ భారత్‌వింగ్ అధికారి సంపత్, రంజిత్, ప్రదీప్, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఆడిట్ బృందం పాల్గొన్నారు.

యువతి అదృశ్యం



మమత

వేలేరు : కిరాణానికి వెళ్లొస్తానని చెప్పిన యువతి సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో యువతి తల్లి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మద్దెలగూడెం గ్రామానికి చెందిన జిడ్డి మణెమ్మకు నలుగురు పిల్లలు, అందులో పెద్ద కుమార్తె జిడ్డి మమత చదువు మానేసి ఇంటివద్ద ఖాళీగా ఉంటుంది. కాగా బుధవారం ఉదయం 8 గంటల సమయంలో పాల ప్యాకెట్లు తీసుకొస్తానని చెప్పి వెళ్లి తిరిగిరాలేదు. దీంతో మణెమ్మ కిరాణానికి వెళ్లి అడగగా దుకాణానికి రాలేదని షాపు నిర్వహకుడు తెలిపారు. దీంతో బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా ఆచూకి లభించలేదు. యువతి ఇంటివద్ద నుంచి వెళ్లే ముందు ఎరుపురంగు టాప్, బంగారం రంగు పాయింట్ ధరించిందని యువతి తల్లి ఫిర్యాదులో తెలిపినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

జీఓ 12ను వెంటనే రద్దు చేయాలి



మాట్లాడుతున్న ఉప్పలయ్య

ఐనవోలు : భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేసే విధంగా ఉన్న జీఓ 12ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ముల్కలగూడెం గ్రామంలో సీఐటీయూ అనుబంధ యూనియన్ యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం బోళ్ల వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉప్పలయ్య హాజరై మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి సంబంధించిన నాలుగు స్కీములను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పకుండా నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈనెల 28న మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో జరుగనున్న మండల మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ములకలగూడెం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బోళ్ల వెంకటస్వామి, కార్యదర్శిగా బోళ్ల ఎల్లేష్, కోశాధికారిగా రామిల్ల వెంకటస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భాస్కర్, ఉపాధ్యక్షుడిగా శ్రీధర్‌తో పాటు మొత్తం 18 మందితో కమిటీని ఎన్నుకున్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆలకుంట యాకయ్య, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి లింగయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నేడు పీఓ, ఏపీఓలకు శిక్షణ తరగతులు

దామెర : మండల కేంద్రం సమీపంలోని ఏఎస్ఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు పీఓ, ఏపీఓలకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఉత్తర్వుల మేరకు గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పీఓలు, ఏపీఓలు సకాలంలో హాజరు కావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

తహసీల్దార్‌కు సన్మానం



శాయంపేట : తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌ను తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ మెంబర్ బాసాని చంద్రప్రకాశ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు.

జీఎస్టీ సంస్కరణల పేరుతో మోసం

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజిరెడ్డి



మాట్లాడుతున్న రాజిరెడ్డి

వర్ధన్నపేట : పేద, మధ్య తరగతి వర్గానికి ఉపయోగపడని విధంగా జీఎస్టీ పన్నుల విధానంలో సంస్కరణల పేరుతో మార్పులు తీసుకొచ్చి కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తోందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్యతో కలిసి గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజిరెడ్డి మాట్లాడారు. జీఎస్టీ వల్ల దేశంలోని పెట్టుబడిదారులు లాభపడ్డారని చెప్పారు. సామాన్య ప్రజలు కొనుగోలు చేసే నిత్యావసర సరుకుల ధరలు తగ్గలేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని ఆధీనంలో ఉంచుకుని రాష్ట్రాలను బిచ్చమడుక్కునేలా చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోందని ధ్వజమెత్తారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పోశాల వెంకన్న గౌడ్, కొత్తపెల్లి గ్రామ కమిటీ కమిటీ అధ్యక్షుడు తాళ్లపెల్లి యాదగిరి గౌడ్, ల్యాబర్తి గ్రామ కమిటీ పార్టీ అధ్యక్షుడు చిదుముళ్ల భాస్కర్, నాయకులు మరుపట్ల సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తకొండ వీరభద్రుడిని దర్శించుకున్న సిద్దిపేట కలెక్టర్



వీరభద్రస్వామిని దర్శించుకుంటున్న సిద్దిపేట కలెక్టర్ హైమావతి

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలం కొత్తకొండ భద్రకాళి సమేత వీరభద్రస్వామిని సిద్దిపేట కలెక్టర్ హైమావతి గురువారం దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ముందుగా ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ఈఓ కిషన్‌రావు, అర్చకులు రాజయ్య, రాంబాబు, శ్రీకాంత్, సందీప్, వినయ్ తదితరులు ఉన్నారు.

చిరుధాన్యాల్లో పోషక విలువలు

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధ



పోషకాహార వారోత్సవాల్లో పాల్గొన్న ఎన్ఆర్ఐ టీం సభ్యులు

నర్సంపేట : చిరుధాన్యాల్లో పోషక విలువలు ఉంటాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధ తెలిపారు. పోషకాహార వారోత్సవాల సందర్భంగా చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లిలోని అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం బతుకమ్మ ఆటపాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి రాధ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఆహారంలో ఆకు కూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. జంక్ ఫుడ్ తీసుకోవద్దని చెప్పారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించొచ్చని తెలిపారు. పోషకాహారంపై మహిళలు అవగాహన పెంచుకుని చైతన్యవంతం కావాలని సూచించారు. ఎన్ఆర్ఐ టీమ్ సభ్యులు శివంగి కర్మాకర్, తసి చోఏదస్ పాల్గొని అంగన్‌వాడీ కేంద్రం పనితీరుపై అధ్యయనం చేశారు. కార్యక్రమంలో ఏపీఎం తిలక్, అంగన్‌వాడీ టీచర్లు రజిత, విజయలక్ష్మి, సరోజన, ఆయాలు నీలమ్మ, శారద, కట్టమ్మ, సీసీ బాబు, సీఏలు శ్యామ్, మంజుల, శరత్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పరిశీలకుల నియామకం

నర్సంపేట : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నియమించారు. ఆయన గురువారం ఓ ప్రకటనలో వివరాలు వెల్లడించారు. చెన్నారావుపేటకు గుగులోతు రామస్వామి, నెక్కొండకి రాయిడి రవీందర్ రెడ్డి, ఖానాపురం మండలానికి నల్ల మనోహర్‌రెడ్డి, నర్సంపేటకు నామాల సత్యనారాయణ, నల్లబెల్లికి మునిగాల వెంకట్‌రెడ్డి, దుగ్గొండికి నాగెల్లి వెంకటనారాయణను నియమించారు.

కోతకు గురైన పెద్దచెరువు రిజర్వాయర్ కట్ట



కోతకు గురైన పెద్ద చెరువు రిజర్వాయర్ కట్ట

పర్వతగిరి : మండల కేంద్రంలోని పెద్దచెరువు రిజర్వాయర్ కట్ట కోతకు గురై ప్రమాదకరంగా మారింది. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో కట్ట కోతకు గురికాగా ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. రెవెన్యూ అధికారులు కట్టను సందర్శించి ప్రమాదకరంగా ఉందని ఇరిగేషన్ అధికారులకు నివేదిక అందించారు. త్వరలోనే మరమ్మతులు చేపడతామని సంబంధిత అధికారులు తెలిపారు.

మహిళల ఆరోగ్యానికే వైద్య శిబిరాలు

- వైద్యాధికారి నాగరాజు



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ అజిత్ మహమ్మద్

కమలాపూర్ : మహిళలు ఆరోగ్యంగా ఉండాలనే ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగరాజు తెలిపారు. స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్‌లో భాగంగా గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ ఫిజిషియన్ డాక్టర్ అజిత్ మహమ్మద్ 42 మంది మహిళలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. 27, 29, అక్టోబర్ 1, 2వ తేదీల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తామని, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా దీన్ దయాళ్ జయంతి



శాయంపేట : దీన్ దయాళ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



ఆత్మకూరులో..

శాయంపేట : పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బీజేపీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతర రామకృష్ణ మాట్లాడుతూ.. దీన్ దయాళ్ ఉపాధ్యాయ జనసంఘ్ స్థాపనలో ప్రధాన పాత్ర పోషించినట్లు చెప్పారు. ఆయన జీవితం ఏకత్వం, మానవతా భావన, అంత్యోదయ సిద్ధాంతాల స్పష్టమైన ప్రతీక అని కొనియాడారు. విద్యార్థులు, యువత, ప్రజల ఆయన సిద్ధాంతాలు, సూత్రాలను ఆచరించాలని కోరారు. తిరుపతి, శ్రీకాంత్, రాజశేఖర్, నవీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు సదానందం, కిసాన్ మోర్చా నియోజకవర్గ కోకన్వీనర్ బుచ్చిరెడ్డి, నాయకులు సాంబయ్య, దశరథం, కుమారస్వామి, శ్రీనివాస్, భిక్షపతి, రఘుపతి, రామారావు, కోర్నేలు, శ్రీశైలం, కొమురయ్య, రమేశ్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ అమ్మపేరుతో మొక్క నాటాలి



మొక్క నాటుతున్న బీజేపీ నాయకులు

దామెర : ప్రతిఒక్కరూ అమ్మపేరుతో ఒక మొక్క నాటాలని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి, డాక్టర్ పగడాల కాళీప్రసాదరావు అన్నారు. సేవా పక్షంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మొక్కలు నాటడం వలన పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుందన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాంరెడ్డి, మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్, నాయకులు రమేశ్, రమణారెడ్డి, సారయ్య, బుచ్చిరెడ్డి, కిషన్‌రెడ్డి, రవీందర్, రాజమొగిలి, మహేందర్‌రెడ్డి, సుధాకర్, రమేశ్ సమంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శ్రమ విలువ తెలుసుకోవాలి



శివాలయం పరిసరాలు శుభ్రం చేస్తున్న వలంటీర్లు

దామెర : విద్యార్థులు శ్రమ విలువ తెలుసుకోవాలని శివం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు బిల్లా రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శివాలయం పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు శ్రమదానం చేసి పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు తరగతి గదులకు పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా వ్యక్తిత్వ వికాస తరగతుల్లో భాగంగా సాఫ్ట్ స్కిల్స్‌పై అధ్యాపకులు రాజేంద్ర ప్రసాద్ అవగాహన కల్పించారు. సమావేశంలో అధ్యాపకులు కమలాదేవి, రేణుక, ప్రణదర్ చౌహాన్, మహేందర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్, శ్రీనివాస్, వాలంటీర్లు పాల్గొన్నారు.

కూష్మాండ అలంకరణలో దుర్గామాత



ఎల్కతుర్తి : లక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు



ఆత్మకూరు : కుష్మాండ అలంకరణలో అమ్మవారు

ఆత్మకూరు : మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం వైభవంగా జరిగాయి. అమ్మవారు కూష్మాండ అలంకరణలో భక్తులకు దర్శిమిచ్చింది. అర్చకులు ఆరుట్ల మాధవ మూర్తి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

మహాలక్ష్మీదేవి అలంకరణలో..

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో గురువారం నాల్గోరోజు భద్రకాళి అమ్మవారు మహాలక్ష్మీదేవి అలంకరణంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఈఓ కిషన్‌రావు, అర్చకులు, సిబ్బంది. భక్తులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో బతుకమ్మ సంబురాలు



పీహెచ్‌సీ ప్రాంగణంలో బతుకమ్మ ఆడుతున్న సిబ్బంది

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలం వంగరలోని పీహెచ్‌సీలో గురువారం వైద్య సిబ్బంది, మహిళలు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడారు. డాక్టర్ రుబీనా మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ స్త్రీ శక్తికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.